బీఆర్ఎస్‌లో చేరిన మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్

హుస్నాబాద్‌లో మాజీ ఎంపీపీని పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

చిగురుమామిడి, నవంబర్ 14: చిగురుమామిడి మండలం మాజీ ఎంపీపీ తాడూరి కిష్టయ్య, మాజీ సర్పంచ్ వంతడుపుల వెంకటస్వామి సోమవారం రాత్రి హుస్నాబాద్‌లో ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ఎంతో అభివృద్ధి చేశారని,మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్‌కు గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, సుందరగిరి దేవస్థానం చైర్మన్ గందె సంపత్, మాజీ చైర్మన్ తాళ్లపల్లి సంపత్, మాజీ ఎంపీటీసీ కాశబోయిన నర్సయ్య, నాయకుడు పత్తేం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

సైదాపూర్ : ఎక్లాస్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ తిరుపతిరెడ్డి

సైదాపూర్, నవంబర్14: బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని ఎక్లాస్‌పూర్, దుద్దనపల్లి, సైదాపూర్, వెంకటేశ్వర్లపల్లి ,రాయికల్ తండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచులు చంద శ్రీనివాస్, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, కొత్త రాజిరెడ్డి, బొడిగ పద్మాజాకొమురయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు పోతిరెడ్డి హరీశ్‌రావు, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, బర్మావత్ శంకర్‌నాయక్, కూతురు విద్వాన్‌రెడ్డి, అనగోని వీరన్నగౌడ్, పైడిపల్లి రవీందర్, బోనగిరి అనిల్, ప్రశాంత్, వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

చిగురుమామిడిలో..

చిగురుమామిడిలో నర్సరీ కూలీలను కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ, నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 14: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చిగురుమామిడిలోని ఆయిల్ పామ్ తోటలో కూలీలను ఎంపీపీ కొత్త వినీత, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆకవరం శివప్రసాద్ నాయకులు కలిసి ఓటు అభ్యర్థించారు. ముల్కనూరులో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర తిరుపతి, పెసరి రాజేశం, బరిగెల సదానందం ప్రచారంలో పాల్గొన్నారు. రేకొండ, బొమ్మనపల్లి, సుందరగిరి, నవాబుపేట, ఇందుర్తి, ఓబులాపూర్ తదితర గ్రామాల్లో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ ఆకవరం భవాని, మహిళా ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి అరుణ, మండల నాయకులు బుర్ర శ్రీనివాస్, సర్వర్ పాషా, బెజ్జంకి రాంబాబు, ముంజ ప్రకాశ్, చెప్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

- బీఆర్ఎస్ యువనేత వొడితల ఇంద్రనీల్

సైదాపూర్ : శివరాంపల్లిలో మాట్లాడుతున్న యువనేత వొడితల ఇంద్రనీల్‌బాబు

సైదాపూర్, నవంబర్14: కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు వొడితల ఇంద్రనీల్ అన్నారు. మంగళవారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లి, ఆకునూర్, ఘనపూర్, రాయికల్‌తండా, రాయికల్, పెర్కపల్లి, సర్వాయిపేట, శివరాంపల్లి గ్రామాల్లో బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సమావేశాలకు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి కృషిచేయాలన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగించారని, మరోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్‌నే ప్రజలు గెలిపిస్తారన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారన్నారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి పది సంవత్సరాల్లో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సింగిల్ విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సర్పంచులు బొడిగ పద్మజా కొమురయ్య, బత్తుల కొమురయ్య, బర్మావత్ అక్షయా శ్రీనివాస్‌నాయక్, ఏనుగుల ఐలయ్య, ఎంపీటీసీ బద్దిపడిగ అనితారవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఠాగూర్‌జగురాణిబాయి అమృత్‌సింగ్, నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, చాడ ప్రకాశ్‌రెడ్డి, ఓలాద్రి మహిపాల్‌రెడ్డి, గడిపె శ్రీనివాస్, వెంకటరెడ్డి, పొడిశెట్టి శ్యాం, గొల్లపల్లి శ్రీనివాస్, ములుగు సంపత్, పిల్లి కొమురయ్య, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

'సతీశ్‌కుమార్‌నే గెలిపించాలి'

సైదాపూర్‌లో మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు

సైదాపూర్, నవంబర్14: ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్‌నే గెలిపించాలని హుస్నాబాద్ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్ , గౌడ జేఏసీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పూదరి రాజేశ్వరిగౌడ్, బీఆర్ఎస్ మహిళా విభాగం బాధ్యురాలు బొమ్మగాని అనురాధ కోరారు. మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా గౌడ సంక్షేమంపై దృష్టిపెట్టలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించి న్యాయం చేసిందన్నారు. గౌడకులస్తులపై ఆర్థికభారం పడకుండా తాళ్లపై పన్ను ఎత్తివేయడంతో పాటు నీరా పాలసీ తీసుకువచ్చిందన్నారు. బార్‌టెండర్లలో గౌడ్‌లకు రిజర్వేషన్లు కల్పించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రానున్న ఎన్నికల్లో మండల వ్యాప్తంగా ఉన్న గౌడకులస్తులు బీఆర్ఎస్‌కే మద్దతు ఇవ్వాలని కోరారు. వీరివెంట గౌడ సంఘం జిల్లా నాయకుడు అనగోని వీరన్నగౌడ్, సోమారం సర్పంచ్ పైడిమల్ల సుశీలాతిరుపతిగౌడ్, బొమ్మకల్ ఎంపీటీసీ ఏరుకొండ ఇందిరా సుధీర్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పైడిపల్లి రవీందర్‌గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, నవంబర్ 14 : బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి మంగళవారం ప్రచారం నిర్వహించారు. గూడెంలో దళిత సంఘాల నాయకులు ప్రచారం చేశారు. ఈ నెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జడ్పీటీసీ కనగండ్ల కవిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళ, సర్పంచ్ అనిత, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'రసమయిపై అసత్య ప్రచారాలు చేస్తే సహించం'

బెజ్జంకి, నవంబర్ 14: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ అసత్య ప్రచారాలు చేస్తే సహించమని ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, ఎన్నికల సమయంలో వచ్చే కవ్వంపల్లిని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. విలేకరుల సమావేశంలో నాయకులు అయిలేని నర్సింహారెడ్డి, బండిపెల్లి రమేశ్, లింగాల వెంకటేశ్, అజయ్, మహేశ్ పాల్గొన్నారు.

బెజ్జంకి : వడ్లూర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీపీ నిర్మల, జడ్పీటీసీ కవిత

అక్కన్నపేట: గండిపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు